TIMES OF VARTHA (20-03-2025)MAD_times of varha main (13-2).qxd 3/20/2025 5:46 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ గురువారం, 20 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 226 పేజీలు 08 వెల : 6/-


రెవెన్యూ మిగులు రూ. 5,944 కోట్లు

రెవెన్యూ వ్యయం రూ. 2,26,982 కోట్లు

మూలధన వ్యయం రూ. 36,504 కోట్లు

# రాష్ట్ర పద్దు రూ.3,04,965 కోట్లు

- అసెంబ్లీలో ప్రతిపాదించిన డిప్యూటీ సీఎం భట్టి
- మండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు
- ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు లక్ష కోట్లు
- ఆరు హామీలతో పాటు యువ వికాసానికి నిధులు
- వ్యవసాయం, సంక్షేమం, విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం
- కూలీలకు 600 కోట్లతో ఆత్మీయ భరోసా
- ఇందిరమ్మ ఇండ్లకు 12,571 కోట్లు
- ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి పెద్దపీట
- విద్యా రంగానికి పెద్దపీట



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో బుధవారం రాష్ట్ర బడ్జెట్‌ను ప్రతిపాదించారు. 2025-26 సంవత్సరానికి రూ.3,04,965 కోట్లతో ఆయన బడ్జెట్ పద్దును ప్రవేశపెట్టారు. రాష్ట్ర ఆర్థిక పరిణామం 200 బిలియన్ డాలర్లు అనీ, పదేండ్లలో దాన్ని ట్రిలియన్ డాలర్లకు పెంచుతామని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా చూపెట్టారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి పెద్దపీట వేశారు. బుధవారం శాసనసభలో ఆయన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చూపిన నైతిక విలువలను పాటిస్తూ ప్రజాప్రయోజనాలే ధ్యేయంగా పారదర్శకత, జవాబు దారీతనంతో తమ పాలన సాగుతున్నదని నొక్కి చెప్పారు. ప్రభుత్వం చేసే ప్రతిచర్యనూ శంకిస్తూ సోషల్‌మీడియా వేదికగా కొందరు తమ ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేయడాన్ని తప్పుబట్టారు. సమాఖ్యస్ఫూర్తిని కొనసాగిస్తున్నామన్నారు. క్లీన్ ఎనర్జీ, సుస్థిర అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు మెగా మాస్టర్‌ప్లాన్ -2050 రూపొందించామన్నారు. ఆరోగ్య రంగాన్ని విస్తరించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు మెడికల్ కాలేజీల ఏర్పాటుకు నిధుల కేటాయింపులు పెంచుతామని చెప్పారు. విద్యావ్యవస్థను పటిష్టపరుస్తామన్నారు. రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని నొక్కి చెప్పారు. బుధవారం శాసనసభలో బడ్జెట్ ప్రసంగాన్ని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క చదివి వినిపించారు. శాసన మండలిలో శాసనసభావ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

10.1 శాతం వృద్ధిరేటు : 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ స్థూల రాష్ట్ర ఉత్పత్తి 16,12,579 కోట్లు అనీ, గతేడాదితో పోలిస్తే వృద్ధిరేటు 10.1 శాతంగా ఉందని భట్టి విక్రమార్క వివరించారు. అదే సమయంలో దేశ జీడీపీ 3,31,03,215 కోట్లుకాగా వృద్ధిరేటు 9.9 శాతం ఉందని తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు అనీ, వృద్ధి రేటు 9.6 అని చెప్పారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 1.8 రెట్లు ఎక్కువ అని వివరించారు. జీఎస్‌వీఏలో సేవారంగం వాటా 66.3 శాతం, పారిశ్రామిక రంగం వాటా 16.4 శాతం, వ్యవసాయ, అనుబంధ రంగాల వాటా 17.3 శాతమని చెప్పారు. జీఎస్‌డీపీలో వ్యవసాయ, దాని అనుబంధ రంగాల వాటా తక్కువగా ఉన్నప్పటికీ 42.7 శాతం మందికి అదే ఉపాధి కల్పిస్తున్నదని గుర్తుచేశారు.

రాష్ట్రాలకిచ్చే పన్నుల వాటాను 50 శాతానికి పెంచాలి : కేంద్రం పన్నుల పంపిణీలో భాగంగా రాష్ట్రాలకు ఇస్తున్న 41 శాతం వాటాను 50 శాతానికి పెంచాలని 16వ ఆర్థిక

మిగతా 3లో..

### శాఖల వారీగా కేటాయింపులు

(రూ. కోట్లలో)

| శాఖ | 2024-25లో | 2025-26లో |
|---|---|---|
| వ్యవసాయం, సహకారం | 49,383 | 24,439 |
| పశు సంవర్ధకం | 1,980 | 1,674 |
| పౌరసరఫరాలు | 3,836 | 5,734 |
| ఇరిగేషన్ | 22,301 | 23,373 |
| పంచాయతీరాజ్ | 29,816 | 31,605 |
| గృహనిర్మాణం | 9,184 | 14,154 |
| సెకండరీ విద్య | 17,942 | 19,464 |
| ఉన్నత విద్య | 3,350 | 3,643 |
| పట్టణాభివృద్ధి | 15,594 | 17,677 |
| వైద్యం, ఆరోగ్యం | 11,468 | 12,393 |
| విద్యుత్ | 16,410 | 21,221 |
| బీసీ సంక్షేమం | 9,200 | 11,405 |
| ఎస్సీ సంక్షేమం | 7,638 | 40,234 |
| ఎస్టీ సంక్షేమం | 3,969 | 17,169 |
| మైనారిటీ సంక్షేమం | 3,003 | 3,591 |
| మహిళా శిశు సంక్షేమం | 2,736 | 2,86 |
| పరిశ్రమలు | 2,762 | 3,527 |
| ఆర్థిక శాఖ | 47,713 | 54,008 |
| రెవెన్యూ శాఖ | 2,106 | 2,369 |
| అటవీ, పర్యావరణం | 1,064 | 1,023 |
| ప్లానింగ్ | 3,783 | 3,863 |
| రవాణా | 4,206 | 4,485 |
| రోడ్లు భవనాలు | 5,790 | 5,907 |
| న్యాయశాఖ | 2,306 | 2,453 |
| సాధారణ పరిపాలన | 1,134 | 1,112 |
| హోం శాఖ | 9,564 | 10,188 |
| ఐటీ, కమ్యూనికేషన్లు | 774 | 774 |
| కార్మిక, ఉపాధి కల్పన | 882 | 900 |
| శాసన వ్యవహారాలు | 220 | 255 |
| పర్యాటకం | 1,046 | 775 |

## చేదు, తీపి కలగలిసిన బడ్జెట్

**సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్‌గా ఉందని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ అప్పులపై ఆధారపడి రాష్ట్రాన్ని నడపడం సాధ్యం కాదన్నారు. కేంద్ర బడ్జెట్ విషయంలో సమ పంపిణీ లేదని చెప్పారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయటం ఈ బడ్జెట్‌తో సాధ్యం కాదన్నారు. వాటిని అమలు చేయాలంటే సుమారు రూ.ఐదు లక్షల కోట్ల బడ్జెట్ కావాలని చెప్పారు. ఉన్న దానిలో అధిక అంచనాతో బడ్జెట్ పెట్టకుండా, వాస్తవికంగా ఈ బడ్జెట్ పెట్టారని తెలిపారు. నీటి పారుదల శాఖకు బడ్జెట్ పెద్దగా పెం చలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేరుకు వేల కోట్ల రూపాయలు కావాలన్నారు. యంగ్ ఇండియా స్కూళ్లకు నాలుగేండ్లకు కలిపి పెట్టారా లేదా అనేది చూడాలన్నారు. విద్యా రంగానికి 7.5శాతం కేటాయిం చారనీ, విద్యా, వైద్య రంగానికి నిధులు పెంచాలనేది మేధావుల అభిప్రాయమని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వీటికి బడ్జెట్ కేటాయింపులు భారీగా ఉంటాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన వాటా కోసం కొట్లాడాలన్నారు. ఖర్చు లేకుండా ఆదాయ మార్గాలు ప్రభుత్వం చూసుకోవాలని సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రస్తావన బడ్జెట్‌లో చెప్పలేదన్నారు. పని భద్రత బడ్జెట్‌లో లేదన్నారు. చేదు, తీపి కలగలిసిన బడ్జెట్ ఇదనీ, ఉగాది పచ్చడిలా ఉందని తెలిపారు.

## 6 గ్యారంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్ తీరు

**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ బడ్జెట్ ఓం భూం బుష్. అబద్ధాల్లో, అంకెల్లో, అప్పుల్లో, దోపిడీలో బీఆర్ఎస్ సర్కార్‌ను కాంగ్రెస్ సర్కార్ మించిపోయిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్ తీరు చూస్తుంటే ఆరు గ్యారంటీలపై ఆశలు వదులుకునేలా ఉందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన బుధవారం ఒక ప్రకటనలో స్పందించారు. కేటాయింపులకు, ఆచరణకు పొంతనే లేని బడ్జెట్‌గా అభివర్ణించారు. మేనిఫెస్టోలోని పది శాతం హామీలను కూడా అమలు చేయలేని అసమర్థ సర్కారని తేలిపోయిందని ఎద్దేవా చేశారు. విద్య, వైద్య రంగాల కేటాయింపులు దారణంగా ఉన్నాయన్నారు. అభయ హస్తం కాదు..మహిళల పాలిట శూన్య హస్తమని ఈ బడ్జెట్ నిరూపించిందని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతి ఊసేలేదని అన్నారు. వృద్ధుల పెన్షన్ పెంపును గాలికొదిలేశారని, విద్యార్థుల భవిష్యత్తును చిదిమేశారని పేర్కొన్నారు.

## ఆరు గ్యారంటీలు గోవిందా..

- ఉద్యోగాలు కేసీఆర్‌వి.. కాగితాలు కాంగ్రెస్‌వి
- పీఆర్సీ ధ్యాస లేదు.. నోటిఫికేషన్ల ఊసు లేదు
- రేవంత్ పాలనా వైఫల్యానికిది నిలువుటద్దం
- ఢిల్లీకి మూటలు పంపడంపైనే ప్రత్యేక దృష్టి
- పదేండ్ల ప్రగతి రథ చక్రానికి సర్కారు పంక్చర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఆరు గ్యారంటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం గోవింద పలికిందని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. తమ ప్రయోజనాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉంటాయని రైతులు, ప్రజలు ఎదురు చూశారని చెప్పారు. 420 హామీల్లో ఒక్క గ్యారంటీపై కూడా మాట్లాడలేదన్నారు. రూ. నాలుగు వేల పింఛన్ మరిచి పోయారని చెప్పారు. మహిళలకు ప్రకటించిన మహా లక్ష్మి ఏమైందని ప్రశ్నించారు. ఆటో డ్రైవర్లు అవస్థలు పడుతుంటే.. వారికి ఉపశమనం కల్పించే లా మాట్లాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్విగ్గి, జుమాటో వర్కర్లకు వర్కర్స్ బోర్డు అని చెప్పి మరిచిపోయా రన్నారు. ఆడ బిడ్డలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. 500 రోజులు పూర్తయినా కూడా రూ.2500 ఇవ్వలేదని చెప్పారు. యాదవులకు గొర్రెలు అని చెప్పి పట్టించుకోలేదని తెలిపారు. గౌడలకు మద్యం దుకాణాల్లో ప్రత్యేక వాటా అని చెప్పి మోసం చేశారని విమర్శించారు. అశోక్ నగర్‌లో చాయి తాగుతూ 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ ఫోజులు కొట్టారనీ, ఆయన ఇస్తానన్న ఉద్యోగాల భర్తీ ఎక్కడని ప్రశ్నించారు. విద్యా భరోసా లేదన్నారు. గురుకులాల్లో విద్యార్థులు చనిపోతుంటే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేక మెడల్లగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ కు కాంగ్రెస్ వైరస్ సోకిందని చెప్పారు. ఇది ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌గా ఉందని ఎద్దేవా చేశారు. ఏ ఒక్క ఊరిలో 100 శాతం రుణ మాఫీ జరిగినట్టు చూపించినా మా ఎమ్మెల్యేలమంతా రాజీనామా చేస్తామని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థ పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.లక్షా 60 వేల కోట్లు అప్పు చేసి ఒక్క ప్రాజెక్టు కూడా మొదలు పెట్టలేదన్నారు. తొండ ముదిరితే ఊసరవెల్లి అయినట్టు ఊసరెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అవుతాడని చెప్పారు.



## స్మితాసభర్వాల్‌కు నోటీసులు?

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్‌కు నోటీసులు జారీ చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ రంగం సిద్ధం చేస్తోంది. ఇన్నోవా వాహనం అద్దె కింద తీసుకున్న నిధులను తిరిగి వర్సిటీకి చెల్లించాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొనుంది. ఒకటి రెండు రోజుల్లో ఆమెకు నోటీసులు జారీ చేయనున్నట్లుగా తెలుస్తోంది. గతంలో సీఎంఓలో అదనపు కార్యదర్శి హోదాలో ఉన్న స్మితా సభర్వాల్ లేఖ మేరకు 2016 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు నెలకు రూ.63 వేల చొప్పున అద్దె రూపంలో వర్సిటీ నుంచి తీసుకున్నారు. రూల్స్‌నకు విరుద్ధంగా వాహనం అద్దె పేరిట 90 నెలలకు రూ.61 లక్షలు తీసుకోవడాన్ని ఆడిట్ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. స్మితా సభర్వాల్ అద్దెకు తీసుకున్నటువంటి టీఎస్ 08 ఈసీ 6345 వాహనం నాన్ టాక్స్ కాదు, ఎల్లో ప్లేట్ వాహనం కూడా కాదు. ప్రైవేటు వ్యక్తిగత వెహికల్ పవన్‌కుమార్ అనే వ్యక్తి పేరిట ఉన్నట్లు ఆడిట్ విచారణలో వెల్లడైంది. సీఎంవో స్మితా సభర్వాల్ ఆఫీస్ నుంచి ప్రతి నెలా వాహనం అద్దె రశీదులు రావడంతో విశ్వవిద్యాలయ యాజమాన్యం డబ్బులు చెల్లించినట్లు తేల్చింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ పనితీరుపై ఇటీవల ఏజి జరిపిన విచారణలో కొన్ని తీవ్రమైన అవకతవకలు ఉన్నట్లు వెల్లడయ్యాయి. అందులో ఈ అంశం కూడా ఉంది. ఈ విషయంపై వివరణ కోరగా స్మితా సభర్వాల్ వాహన అద్దెపై ఆడిట్ అభ్యంతరం నిజమేనని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి ఆచార్య అల్దాస్ జానయ్య అన్నారు.

మిగతా 6లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
20-03-2025


## రజాకార్లను ఎదురొడ్డి పోరాడిన వీర వనిత కామ్రేడ్ మల్లు స్వరాజ్యం




టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.తెలంగాణ సాయుధ పోరాటంలో విసునూరు దేశ్ ముఖ్‌లు, రజకారులు, భూస్వాములకు వ్యతిరేకంగా 13 సంవత్సరాల చిన్నతనంలోనే తుపాకిని చేతబట్టి పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధైర్య శీలి, త్యాగశీలి వీరవనిత కామ్రేడ్ మల్లు స్వరాజ్య మని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ 48వ వార్డు నందు సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం బొమ్మిడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా మజ్జిగను పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి సోదరి గా ప్రజాస్వామ్యంలో ప్రజల మధ్య జీవిస్తూ సామ్రాజ్యవాదుల్ని గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీశాలి అని, తాడిత, పీడిత ప్రజల పక్షాన పోరాడిన మహనీయురాలని కొనియాడారు. మల్లు స్వరాజ్యం సోదరుడు తెలంగాణ సాయుధ పోరాట యోధులు భీమిరెడ్డి నరసింహారెడ్డి తో కలిసి పేద ప్రజలకు రెండు లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసి పేదల పెన్నిధిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.భూమి కొరకు, విముక్తి కొరకు పేద ప్రజల పక్షాన ఉద్యమానికి కదం తొక్కారని అన్నారు.ఈ కార్యక్రమంలో బొమ్మిడి అశోక్, దేవత్ కిషన్ నాయక్, బోళ్ల సోమిరెడ్డి, మోహన్ రెడ్డి, బంధు రుద్రమ్మ, చిత్రం భద్రమ్మ, సోమగాని శంభయ్య, చల్లా శ్రీనివాస్, చల్లా శేఖర్, అర్వపల్లి, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి పై చేసే అసత్య ప్రచారాలు నమ్మవద్దు

### కార్మిక హక్కుల కోసం నిరంతర పోరాటం

### ఎస్సీడబ్ల్యూయు(ఏఐటియుసి)రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కొన్ని ప్రతిపక్ష కార్మిక సంఘాలు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)పై చేసే అసత్య ప్రచారాలు నమ్మ వద్దని,అధికారంలో ఉన్నా లేకున్నా అన్ని సమయాల్లో నిరంతరం కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటం చేస్తుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతా రామయ్య తెలిపారు.ఏరియాలోని కేకే 5 గని పై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్, గని పిట్ కార్య దర్శి గాండ్ల సంపత్ అధ్యక్షతన బుధవారం ద్వార సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గనికి చెందిన సుమారు 30 మంది ఉద్యోగులు సీతారామయ్య సమక్షంలో యూనియన్ లో చేరగా, వారికి ఆయన యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం సీతారామయ్య మాట్లాడుతూ మార్చి 7న సింగరేణి సిఎండి బలరాంతో జరిగిన స్ట్రక్చరల్ కమిటీ సమావేశంలో పలు సమస్యలపై ఒప్పందం చేసుకోవడం జరిగిందని, పెర్క్స్ పై ఆదాయ పన్ను. సొంతింటి పథకం లాంటి కొన్ని సమస్యలు పరిష్కారం కోసం కమిటీలు వేసేందుకు అవగాహన కుదుర్చు



కున్నామని తెలిపారు. హైదరాబాద్ లో కార్పొరేట్ ఆసుపత్రి పెట్టడానికి అంగీకరించారని, రిటైర్డ్ అయిన కార్మికులకు మందులు హైదరాబాద్ లో ఉన్నవారికి సింగరేణి భవన్లో ఇచ్చుటకు అంగీకరించారన్నారు. రిటైర్ అయిన కార్మికులకు సింగరేణి ఆసుపత్రిలో లో అడ్మిట్ అయితే 40శాతం కోత ఉ ండదని, అదేవిధంగా అన్ని గనులు, విభాగాలలో కార్మికులకు లాకర్స్, కబోర్డ్స్, కార్యాలయాలలో ఫర్నిచర్ ఇచ్చుటకు అంగీ కరించారని వివరించారు. సెక్యూరిటీ సిబ్బంది, ఎలక్ట్రీషన్, ఫిట్టర్స్ అన్ని రకాల డిజిగ్నేషన్ లను మార్చుటకు అంగీ కరించారని తెలిపారు. డిస్మిస్ అయిన కార్మికులకు 5 సంవత్స రాలలో ఏదైనా ఒక సంవత్సరం 100 మస్టర్లు ఉంటే, వారికి ఒక అవకాశం కల్పించుటకు లోక్ అదాలత్ తీర్పు ప్రకారం ఇచ్చుట అంగీకరించారన్నారు. డిస్మిస్ అయిన జెఎంఈటి లందరినీ వెంటనే విధుల్లోకి తీసుకుంటారని తెలిపారు. సొంత ఇల్లు కట్టుకున్న వారికి క్వార్టర్ వెకేషన్ సర్టిఫికెట్ ఇచ్చుటకు అంగీకరించారని, మైనింగ్ స్టాప్ తోపాటు ట్రేడ్ మేన్స్ లకు సైతం అండర్ గ్రౌండ్ మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇచ్చుటకు అంగీకరించారని వివరించారు.అదేవిధంగా సింగరేణి భవిష్యత్తుపై మాట్లాడుతూ, సత్తుపల్లి, ఇల్లందు రెండు గనులకై సింగరేణి సంస్థ టెండర్లలో పాల్గొనవద్దని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చెప్పడంతో సింగరేణికి టెండర్ ఇవ్వ కుండా ప్రైవేట్ వ్యక్తులకు టెండర్ ఇవ్వడం జరిగింద న్నారు. ఈ టెండర్లను వెంటనే రద్దు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని,కేంద్రంతో మాట్లాడి,ఈ టెండర్లను రద్దు చేయవలసిందిగా కోరడం జరిగిందని.ఈ టెండర్లను రద్దు చేయని యెడల సమ్మె చేసైనా సరే హక్కులు సాధించుకుంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్ల లో పాల్గొనేలా సింగరేణి అవకాశం ఇవ్వాలని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను కలిసి, కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, ఏరియా నాయకులు పి బాణయ్య, ఆంటోని దినేష్, దేవసాని సాంబయ్య, నాయకులు విక్రమ్ సింగ్, కుమారస్వామి, వరప్రసాద్, ముల్కల వెంకటేశ్వర్లు, పిట్ కార్యదర్శులు శర్మ, యాదవ్, సంజీవ్ కుమార్, కలువల శ్రీనివాస్, ప్రేమ్ లాల్, మేకల సంతు, ఊదరి శ్రీకాంత్, పంగ చంద్రశేఖర్, కన్నం వేణు, భూక్య రాజేందర్, ధారావత్ రాజ్ కుమార్, భగవాన్ రెడ్డి, ఓ శ్రీకాంత్, సాంబ శ్రీకాంత్, సాదుల సంపత్ లు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-


జిల్లాలోని ప్రాజెక్టుల క్రింద సాగు చేయబడే చివరి ఆయకట్టు వరకు పంట సాగుకు నీరు అందించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో నీటిపారుదల శాఖ ఈఈ, డిఈఈ, ఏఈఈ లతో సాగునీటి నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రాజెక్టు పరిధిలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుత నీటి నిల్వ 11.4 టిఎంసి ఉందని, కార్యచరణ ప్రకారం నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. సుందిళ్ళ, అన్నారం, గూడెం ఎత్తిపోతలు, ఇతర మధ్య, చిన్న తరహా ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, నీల్వాయి ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జూన్ 15 వరకు జిల్లాలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. పంట సాగులో నీటి అవసరం తక్కువగా ఉండే వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, కెనాల్లు, ట్యాంకులు, చెరువుల శుద్ధీకరణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సిర్సా ఎత్తిపోతల పథకం, అర్జునగుట్ట,



కిష్టాపూర్ ప్రాజెక్టులపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సాగునీరు, త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా కార్యచరణ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్..!

### డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు గునిగంటి కమలాకర్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్న గూడూరు మండల కేంద్రంలో నిన్న రాష్ట్ర అసెంబ్లీలో.రాష్ట్ర ముఖ్యమంత్రి లిశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దాల కాలంగా బిసిలకు 42 రిజర్వేషన్లు,పెంపు,ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని శాంతియుత పోరాటాని గౌరవించి సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా శాసన సభ సమావేశాలో బిల్లు ప్రవేశపెట్టి సందర్భంగా ముఖ్యమంత్రి ఈ బిల్లు పై అసెంబ్లీ చర్చలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపిన కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి,ఎంఐఎం, సిపిఐ పార్టీ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదాలుతెలిపి సీఎం రేవంత్ రెడ్డి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్.డాక్టర్ రాంచంద్రునాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు గునిగంటి కమలాకర్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదగాని నాగేష్ గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్,మైనారిటీ సెల్ అధ్యక్షుడు జంగిర్ పాషా,ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి పట్ల కిరణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గాడిపల్లి జీవన్ కాంగ్రెసు పార్టీమండల నాయకులు గాడిపల్లి అనిల్ ,కొత్త శేఖర్ గంగదరి ఉపాలయ్య, దాసరి శ్రీనివాస్,

## గోపా మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

వివిధ రంగాలలో ప్రతిభ సాధించిన మహబూబాద్ సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీగా నియామకం అయినా ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్,తొర్రూర్ సివిల్ కోర్టులో ఏజీపీగా సేవలందిస్తున్న బండపల్లి వెంకన్న గౌడ్,తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని జాతీయస్థాయిలో కాంస్య పతకాన్ని సాధించిన కానిస్టేబుల్ కొంపల్లి అంజయ్య గౌడ్‌లను మహబూబాబాద్‌లో గోపా (గౌడ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్) ఆద్వర్యంలో ఘనంగా సత్కరించారు.గ్రూప్2లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన టౌన్ ఎస్ఐ శివను సైతం సన్మానించారు.గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నలంద కళాశాలలో జరిగిన ఈ..సన్మాన కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్,కోశాధికారి ముక్తేశ్వర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చీకటి శ్రీనివాస్,బుర్ర గోవర్ధన్,చిర్రా ఏకాంతం,తాళ్లపల్లి రమేష్, యాదగిరి, చీకటి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా క్వార్టర్ల కౌన్సెలింగ్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు సింగరేణి ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్‌లు తెలిపారు.బుధవారం ఏరియాలోని సిఈఆర్ క్లబ్లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు మందమర్రి,శ్రీరాంపూర్ ఏరియాలకు 93 క్వార్టర్ లను ప్రకటించగా, వీటికి 54 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని,దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి, సీనియార్టీ ప్రకారం 21 మంది ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఐఈడి డిజిఎం రాజన్న, డివైపిఎం మైత్రేయ బంధు,ఏరియా పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు,సిబ్బంది,ఎస్ అండ్ పిసి సిబ్బంది పాల్గొన్నారు.

## వినయ్ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

### విలేకరుల సమావేశంలో వినయ్ భార్య



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణానికి చెందిన నస్పూరి వినయ్ ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా, అతని మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని మృతుని భార్య నస్పూరి భాగ్యలక్ష్మి, కుటుంబ సభ్యులు కోరారు. పట్టణ ప్రెస్ క్లబ్లో బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి ఆమె విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, తన భర్త వినయ్ ఆత్మహత్య చేసుకోవడానికి వోడ్నాల శ్రీనివాస్, అతని భార్య వోడ్నాల మమత లు ప్రేరేపించారని ఆరోపించారు. తన భర్త వినయ్ ను మమత తన వలలో వేసుకొని, తతంగం నడిపించిందని, దానికి సంబంధించిన ఫోటోలను, వీడియోలు తన వద్ద ఉన్నాయని తెలుపుతూ, వాటిని విలేకరుల సమావేశంలో ప్రవేశపెట్టింది. వోడ్నాల శ్రీనివాస్ అతని మిత్రులు నరేందర్, సురేందర్, రాజిరెడ్డి అనే వ్యక్తులు పలుమార్లు తన భర్త వినయ్ పై దాడి చేశారని ఆరోపించింది. దీంతో తన భర్త మానసికంగా తీవ్ర ఆవేదన చెందాడని, ఈ నేపథ్యంలోనే పలుమార్లు ఆత్మహత్యయత్నం చేసుకున్నాడని వివరించింది. వారి వేధింపులు ఆగకపోవడంతో గత నెల తన భర్త వినయ్ ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. వినయ్ మృతికి కారుకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు మంచిర్యాల రైల్వే పోలీస్ స్టేషన్ లో సైతం ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపింది. కానీ విచారణ పేరిట రైల్వే ఎస్ఐ సాక్ష్యులను ఇష్టం వచ్చినట్టు తిట్టినట్లు ఆరోపిస్తూ, రైల్వే పోలీసుల తీరుపై అనుమానం వ్యక్తం చేసింది. ఈ కేసును రైల్వే పోలీసుల నుండి పట్టణ పోలీసులకు బదిలీ చేయాలని కోరింది. తనకు న్యాయం జరగకుంటే సామూహిక ఆత్మహత్యలు చేసుకుంటామని స్పష్టం చేశారు.

## వాతావరణం మార్పులకు అనుగుణంగా

# వేసవికాలం దృష్ట్యా జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

### వడదెబ్బ, ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్రాస్థాయిలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో విస్తృత ప్రచారం కలిగించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ప్రస్తుత వాతావరణ మార్పులకు అనుగుణంగా జిల్లాలో తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, లతో జిల్లాస్థాయి వాతావరణ మార్పుల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య సూత్రాలు పాటిస్తు వడదెబ్బ నుండి ఎలా చర్యలు తీసుకోవాలనే పూర్తి అవగాహన కార్యక్రమాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా అన్ని సాధనాల ద్వారా విస్తృత ప్రచారం కలిగించి ఎండ నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, మున్సిప ల్, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, వ్యవసాయ కూలీలు, తదితర క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న కూలీలకు సమయం లో మార్పులు చేసి వారికి కావలసిన త్రాగునీరు, ఓఆర్ఎస్ తదితర వసతులు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.జిల్లాలోని పశుసంవర్ధక శాఖ అధికారులు పశు సంపద సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలకు తెలియపరచాలని అన్నారు. అటవీ శాఖ అధికారులు అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ సంబంధిత అధికారులతో సమన్వయ పరచాలని సూచించారు.నిత్యం అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.దాదాపుగా ఉదయం 11 గంటల లోపు వ్యవసాయ మున్సిపల్ గ్రామపంచాయతీ తదితర సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని,జిల్లా వ్యాప్తంగా ఓఆర్ఎస్, తదితర మందులు ముందస్తు గా సిద్ధం చేసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.బస్టాండ్, రైల్వే స్టేషన్స్, జన సంద్రాలు కలిగిన ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి




ఎండ దెబ్బ వలన ఎవరికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.వాతావరణ మార్పుల నివేదిక ప్రతినిత్యం జిల్లా అధికారులు సంబంధిత సిబ్బందికి తెలియపరచాలని సూచించారు.ఈ సమావేశం అనంతరం ఎండ దెబ్బ నివారణ చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తలపై కరపత్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డి ఏ ఓ విజయనిర్మల, ఉద్యానవ, శాఖ అధికారి మరియన్న, ఉప వైద్యాధికారిని డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు శాంతి కుమార్, రవీందర్, నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
20-03-2025


# సిబ్బంది సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్

**రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్, డిఐజి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



పోలీసులు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో ఒత్తిడిలను ఎదుర్కోవాల్సి ఉంటుందని పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్ నిర్వహించడం జరుగుతుందని రామ గుండం పోలీస్ కమిషన్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్, డిఐజి తెలిపారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ స్పెషల్ పార్టీ, క్యూఆర్టి సిబ్బంది, అధికారులకు రామగుండం పోలీస్ హెడ్ క్వార్టర్లలో పోలీస్ దర్బార్ కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి సిపి అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్, డిఐజి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు,సిబ్బందితో మాట్లాడి, సమస్యలను, వినతులను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొని, సిబ్బంది అడిగిన వినతులను, సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, ఎలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే నేరుగా తన కార్యాలయానికి వచ్చి, తనను కలిసి చెప్ప వచ్చునని తెలిపారు. క్రమశిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిసులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో,మంచిప్రవర్తనతో విధులు నిర్వర్తించి నప్పుడు అధికారులు మీ వెంట ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందికి చేయ వలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించిన, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్యలు తీసుకొవడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ శాఖ, యూనిఫామ్ పైన గౌరవం ఉంటే చట్టవ్యతిరేక పనుల మీద ఆలోచన రాదని తెలిపారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడం వల్ల మానసిక, శారీరక ఒత్తిళ్ల నుండి దూరం కావచ్చునన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని, కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుందని, కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని, క్షణి కావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘ వేంద్ర రావు, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, వామన మూర్తి,సంపత్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)..

సంఘానికి ప్రతిపాదించామని భట్టి విక్రమార్క చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలకు తగ్గుతున్న పన్నుల వాటాపై ఆందోళన వెలిబుచ్చారు. 14వ ఆర్థిక సంఘం ద్వారా తెలంగాణకు 2.437 శాతం నిధుల పంపిణీ జరిగితే..15వ ఆర్థిక సంఘం కాలంలో ఇది 2.102 శాతానికి తగ్గిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రజల కష్టాల నుంచి పుట్టుకొచ్చిందే 'అభయహస్తం' : ప్రజల కష్టాలను తీర్చాలనే సంకల్పం నుంచే 'అభయహస్తం' పుట్టుకొచ్చిందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు ఇప్పటిదాకా రూ.5005.95 కోట్లు ఆదా కాగా, ఆర్టీసీ ఆర్థికంగా నిలబడిందనీ, కొత్తగా 6,400 మంది ఉద్యోగులను చేర్చుకున్నదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిన 34,545 నిర్మాణాలకు రూ.305.03 కోట్లు కేటాయించి వాటిని అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. హైదరాబాద్‌కు నలువైపులా పేద, మధ్యతరగతి ప్రజల కోసం శాటిలైట్ టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేసి గృహ సముదాయాలను నిర్మించే ప్రణాళిక రూపొందిస్తున్నామ న్నారు. వ్యవసాయ శాఖకు రూ.24,439 కోట్లు పశు సంవర్థక శాఖకు రూ.1,674 కోట్లు : వ్యవసాయ శాఖకు రూ.24,439 కోట్లను ప్రతిపాదిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. రైతు భరోసా పథకానికి ప్రస్తుత బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు ప్రతిపాదిస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా పశుసంవర్థక శాఖకు రూ.1,674 కోట్లు ప్రతిపాదించారు. పౌరసరఫరాల శాఖకు రూ.5,734 కోట్లు : పౌరసరఫరాల శాఖకు రూ.5,734 కోట్లను భట్టి ప్రతిపాదించారు. అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు ఇస్తామనీ, త్వరలో సన్నబియ్యం పంపిణీ చేస్తామని చెప్పారు. విద్యకు ప్రాధాన్యమిస్తున్నాం : రాష్ట్రంలో విద్యాశాఖకు రూ.23,108 కోట్లను బడ్జెట్‌లో భట్టి ప్రతిపాదించారు. 1023 ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సొంతభవనాలు లేనివి 662 ఉన్నాయన్నారు.

# విద్య రంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలి

**పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని ప్రగతిశీల ప్రజా స్వామ్యం విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తన ఎన్నికల మేనిఫెస్టోలో విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయి స్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇటీవల నిర్వహించిన సభలు, సమావేశాలలో సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయించి, విద్యను అభివృద్ధి చేస్తామని చెప్పి, నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.57 శాతం మాత్రమే బడ్జెట్ కేటాయించడం సిగ్గుచేటు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల ఆస్కార్ పోటీలపై ఉన్న శ్రద్ధ విద్యారంగంపై లేదని ఆరోపించారు. ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం చేస్తూ, కార్పొరేట్ విద్యకు వత్తాసు పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బడ్జెట్ ను సవరించి, విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించడం లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు.

# సింగరేణి పాఠశాలకు మంచి ఫలితాలు అందజేయాలి

**పాఠశాల కరస్పాండెంట్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం ముగించుకున్న విద్యార్థులు పదో తరగతి పరీక్షలు చక్కగా రాసి,మంచి ఫలితాలను పాఠశాలకు, వారి కుటుంబాలకు అందజేయాలని ఏరియా పర్సనల్ మేనేజర్, పాఠశాల కరస్పాండెంట్ ఎస్ శ్యాంసుందర్ కోరారు. బుధవారం పాఠశాల ఆవరణంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి పూర్తి చేసుకొని, పాఠశాల వదిలి వెళుతున్న విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు విద్యార్థులు పుష్పగుచ్చం అందించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఎస్సి పరీక్షలకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులకు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు, హాల్ టికెట్లు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్యాంసుందర్ మాట్లాడుతూ, సీనియర్ విద్యార్థులకు గౌరవాన్ని అందిస్తూ, చదువు పూర్తి చేసుకొని పాఠశాలను వదిలి వెళుతున్న వారికోసం వీడ్కోలు పార్టీ ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల శిక్షణలో విద్యను అభ్యసించిన అందరూ మొదటి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా, చదువు పైన దృష్టి పెట్టి, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. సింగరేణి పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం సింగరేణి యాజమాన్యం కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అన్ని సౌకర్యాలతో పాటు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేస్తూ, మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని సైతం కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడం పట్ల హర్షం

**బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం బీసీ లో విద్య ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయమని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బిసి రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అదే సమయంలో ఈ బిల్లుకు తెలిపిన టిఆర్ఎస్, బిజెపి,ఎంఐఎం,సిపిఐ, పార్టీల నేతలకు,సమస్త బీసీ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలుపు తున్నామని ఆయన అన్నారు. బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సంస్థాన్ నారాయణపురం

# బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై మడిపల్లి భాస్కర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునర్జీవనానికి పునాది వేసిందని ఆనందించారు..రాష్ట్రాన్ని పునర్నించుకోవడంపై దృష్టి పెట్టారని అందుకే డాంబికాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందించారని పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ శాఖ కు 24,438 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ కు 21,221 కోట్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రు 23000 కోట్లు,రాజీవ్ విద్య వికాస్‌నికి రు 6000 వేల కోట్లు, పెద్ద యెత్తున నిధులు కేటాయించిన ప్రభుత్వం,6 గ్యారంటీల అమలుకు పద్దులో అధిక మొత్తం కేటాయించారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రూపదిద్దుతుందని తెలిపారు. అందుకే విద్య వైద్యం వ్యవసాయ సాగునీటి రంగాల అభ్యున్నతి సంక్షేమ అభివృద్ధిని సహకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు ముందుకు వేస్తుందని వివరించారు.. పథకాల అమలు ద్వారా ప్రజలకు మరింత మెరుగైన జీవితాన్ని అందించాలని తపన ఈ బడ్జెట్లో కళ్లకు కడుతుందని అభివర్ణించారు. తెలంగాణ అభివృద్ధి ప్రక్రియలో గణనీయంగా దోహదపడుతున్న బడ్జెట్ అభివృద్ధికి సంక్షేమానికి మధ్య సమతూకం కలిగిందని హర్షం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బిఆర్ఎస్ హయంలో నాశనం చేశారని ఆరోపించారు.

# ఘనంగా గట్టుప్పల మాజీ సర్పంచ్ ఇడం రోజా జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - గట్టుపల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

గట్టుప్పల మాజీ సర్పంచ్ ఇడం రోజా జన్మదిన వేడుకలను అభిమానులు కేకు కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు సర్పంచ్‌గా తన హయాంలో జరిగిన అభివృద్ధిని అభిమానులు తెలియజేసారు. అనంతరం విద్యార్థులు స్వీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పోరెడ్డి ముత్తిరెడ్డి,మాదగాని సందీప్, ఖమ్మం రాజశేఖర్, చేరుపల్లి రమేష్, మాకం అజయ్, మొద్దు నవీన్, శంకర్ నారాయణ, నాగరాజు అరుణ్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ప్రార్థనలతో సిలువ మార్గం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రాబోయే గుడ్ ఫ్రైడే రోజున క్రీస్తుకు వేసే సిలువతో ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో రెబ్బవరం విచారణ ఫాదర్,ఆర్.సి.యం సంఘస్తులు ఆధ్వర్యంలో లోక రక్షకుడైన క్రీస్తు..సర్వ మానవ పాప విముక్తి కోసం మరణ శిక్ష పొందిన రోజును శుభ శుక్రవారంగా పేర్కొంటూ క్రైస్తవ విశ్వాసులందరూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కరుణా మయుడు సిలువ మోసిన రోజును ప్రత్యేక ప్రార్థనలతో గ్రామంలోని వాడవాడల తిరుగుతూ ప్రార్థనలు నిర్వహించారు,మానవులు చేసిన పాపాలను తను మోస్తూ సిలువపై ప్రాణాలను అర్పించి త్యాగాన్ని చాటిన ఏసును స్తోత్రాలతో కీర్తించారు. సిలువ ధ్యానాన్ని పాటించారు. భక్తితో 40 రోజులపాటు ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న విశ్వాసులు సంప్రదాయంగా సిలువను మోస్తూ అనంతరం చర్చిలకు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆర్‌సీఎం చర్చి వీధుల్లో క్రైస్తవులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు సిలువ మార్గ దృశ్యాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు,యవ్వనస్తులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు తో మంజూరు అయినా సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 18000/ రూపాయలను పడిశాల నాగలక్ష్మి కి అందించటం జరిగింది ఈ కార్యక్రమంలో రైల్వే కాలనీ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కాంపెల్లి శేషగిరిరావు, మాజీ వార్డ్ మెంబర్ గంట నాగేశ్వరరావు, గంధం రామయ్య, గంధం వెంకటరత్నం పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్‌పై దొడ్డు కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి

**తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామి**



టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ 3 తారీఖున దొడ్డి కొము రయ్య గారి జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం ట్యాంక్ బండ్ పైన ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ సామాజిక రాజకీయ స్పృహ ఉండి విద్యావంతులైన యువకులని ప్రజా ప్రతి నిధులను చేయాలన్నారు మరియు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తూ మరుగు దొడ్లనీ నిర్మాణం చేయడంలో కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు ముశాం చంద్రశేఖర్, అచ్చని మనోజ్, కడం పరమేష్, బంగారు వెంకటేష్ రజక, రవి సాగర్ చాపల, పురుషోత్తం, అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్కు వినతి పత్రం సమర్పించిన పంచాయతీ వర్కర్లు


టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తమకు జీతాలు వెంటనే అందించాలని గ్రామ పంచాయతీ వర్కర్లు జిల్లా ఎడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. తాము నిరుపేదలమని కష్టపడి పనిచేసే తమకు మూడు నెలల నుంచి వేతనాలు అందడం లేదని తమ పరిస్థితిని అర్థం చేసుకొని వేతనాలు అందే విధంగా కృషి చేయాలని పంచాయతీ వర్కర్లు వినతి పత్రంలో కోరారు.

# అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల పరిధిలో చిన్నమండవ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని వితరణ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవ సమితి బాధ్యులు మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోపించాలన్నారు. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అంబేద్కర్ సేవా సమితి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నమండవ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు, ఉపాధ్యాయులు పుల్లారావు, నాగేశ్వరావు ,ఖాన్ , పూర్ణచంద్రరావు, మంజుల, సునీల రాణి, ఉషా, అంబేద్కర్ సేవ సమితి సభ్యులు గుండ్ల రాంబాబు,గ్రామ పెద్దలు మోర్ల కృష్ణ , గుండ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఒక్కో పంచాయతీ సెక్రటరీపై రూ.3 లక్షల నుంచి 10 లక్షల దాకా అప్పు

### గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నుంచి ఇప్పటి ప్రభుత్వం వరకు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి ఆగిన నిధులు రెండున్నరేండ్లుగా స్టేట్ ఫైనాన్స్ నిధులూ పనుల కోసం సొంతంగా ఖర్చుపెడుతున్న కార్యదర్శులు.ఒక్కో సెక్రటరీపై రూ.3 లక్షల నుంచి 10 లక్షల దాకా అప్పు.రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ని కేంద్రం నుంచి పల్లెలకు రావాల్సిన నిధులు ఆగిపోయాయి. నిరుడు జనవరి నుంచి ఇదే పరిస్థితి. ఇటు రెండున్నరేండ్లుగా రాష్ట్రం నుంచి స్టేట్ ఫైనాన్స్ నిధులు కూడా రావడం లేదు. మరోవైపు ఆస్తిపన్నులు వసూలు కావట్లేదు. దీంతో పంచాయతీల నిర్వహణ భారం కార్యదర్శులపై పడింది. నిధుల్లేక పల్లెల్లో అభివృద్ధి పనులు చేసే పరిస్థితి లేదు. పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరా, ట్రాక్టర్ మెయింటనెన్స్, డీజిల్, ట్యాంకుల క్లోరినేషన్, బ్లీచింగ్, మోటార్ల రిపేర్ లాంటి పనులకు సెక్రటరీలు తమ జేబుల్లోంచి ఖర్చు చేయాల్సి వస్తున్నది. రెండేండ్లుగా ఇదే పరిస్థితి ఉండడంతో ఒక్కొక్కరు రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల దాకా అప్పులు చేశామని కార్య దర్శులు వాపోతున్నారు. అప్పులు తెచ్చి పనులు చేస్తున్నా కొందరు ఉన్నతాధికారులు ఫీల్డ్విజిట్ పేరుతో ఎక్కడో ఓ లోపం పట్టుకొని తమపై చర్యలు తీసుకుంటున్నారని, ఇది ఎంత వరకు సమంజసమని సెక్రటరీలు ప్రశ్నిస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ మేరకు కనీసం స్టేట్ ఫైనాన్స్ నిధులైనా విడుదల చేసి అప్పుల బాధ నుంచి తమకు విముక్తి కల్పించాలని కోరుతున్నారు.పంచాయతీలకు




రూ.6,500 కోట్లు పెండింగ్.పంచాయతీలకు గతేడాది ఫిబ్రవరిలో పాలకవర్గాల గడువు ముగిసింది. ఏడాది దాటినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు ఆగిపోయాయి. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి మొత్తం రూ.1,514 కోట్లు పెండింగ్లో ఉన్నాయి. పాలకవర్గాలు కొలువుదీరితే తప్ప ఈ నిధులు వచ్చే పరిస్థితి లేదు. రెండు న్నరేండ్లుగా దాదాపు రూ.5 వేల కోట్ల స్టేట్ ఫైనాన్స్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు. గత బీఆర్ఎస్ హయాం నుంచే ఈ పరిస్థితి ఉంది. అప్పటి సర్పంచులు అప్పు చేసి పల్లెల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టగా, దానికి సంబంధించిన బిల్లులు నేటికీ చెల్లించకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. 15 నెలల కింద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పంచాయతీలు గాడిన పడ్తాయని అందరూ భావించారు. గతంలో కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులైనా వచ్చేవి. కానీ, ఎన్నికలు జరగకపోవడంతో ఆ నిధులు కూడా రాకపోవడంతో పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడినట్లు అయింది.నిర్వహణ భారమంతా కార్యదర్శులదే. సర్పంచుల పదవీకాలం ముగియడంతో పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన నడుస్తున్నది. ఒక్కో అధికారికి నాలుగైదు గ్రామాల బాధ్యతలు ఉండడంతో ఇప్పుడు పంచాయతీల నిర్వహణ భారమంతా పంచాయతీ కార్యదర్శులపై పడింది. కేంద్రం, రాష్ట్రాల నుంచి ఫండ్స్ రాకపోవడం, టార్గెట్ మేరకు ఆస్తిపన్నులు వసూలు కాకపోవడంతో కార్యదర్శులే అప్పులు చేసి పంచాయతీలను నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఇంటింటా చెత్త సేకరణకు ట్రాక్టర్ను గ్రామంలోకి పంపాలంటే అందులో డీజిల్ పోయించాల్సి ఉంటుంది. నెలనెలా డీజిల్కు రూ.10 వేల నుంచి20 వేలకు పైగా ఖర్చుచేయాల్సి వస్తోంది. చాలా గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు అందడం లేదు. దీంతో లోకల్గా బోర్లు, మోటార్లు, పైపుల రిపేర్లు చేయించక తప్పట్లేదు. రహదారులపై మొరం పోయించడం, గుంతలు పూడ్చడం, మొక్కలకు నీళ్లు పట్టడం, స్ట్రీట్ లైట్ల నిర్వహణ లాంటి పనులు సరేసరి. ప్రత్యేక అధికారుల పాలనలో ఏ చిన్న మీటింగ్ జరిగినా తమ జేబు నుంచే పెట్టుకోవాల్సి వస్తోందని కార్యదర్శులు వాపోతున్నారు. ఇలా ఒక్కో నెలకు రూ.50 నుంచి రూ.80 వేల వరకు, పెద్ద పంచాయతీలకు రూ.లక్ష నుంచి రూ.ఐదు లక్షల వరకు మెయింటెనెన్స్ ఖర్చవుతున్నదని చెప్తున్నారు. ఈ క్రమంలోనే ఒక్కొక్కరు రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల దాకా అప్పు చేశామని వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మా ఇబ్బందులు ఆలోచించి వెంటనే నిధులు మంజూరు చేయాలని గ్రామ కార్యదర్శులు కోరుచున్నారు.

# వాసవి ప్రైవేటు పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ మహోత్సవం...

### ఫుడ్ ఫెస్టివల్ ద్వారా విద్యార్థుల జీవన విధానంలో మార్పు రావాలి మండల విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు...

టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

విద్యార్థులకు చిన్ననాటి నుండి పౌష్టిక ఆహారాన్ని అలవాటు చేసేందుకు వాసవి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఫుడ్ ఫెస్టివల్ ద్వారా గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినంద నీయమని బాన్సువాడ మండల విద్యాధికారి పి .నాగేశ్వరరావు అన్నారు. బాన్సువాడ పట్టణంలోని వాసవి ప్రైవేట్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో 220 రకాల ఆహార పదార్థాలను నిప్పు లేకుండా తయారు చేయడం ఎంతో అభినందనీయమని, ఆరోగ్యవంతమైన జీవితం కోసం శాఖాహారంతో పాటు, విటమిన్లు కలిగిన పదార్థాలను తీసుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్యాలు దరిచేర వా న్నారు. విద్యార్థులలో వారి నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు ఆరోగ్యకరమైన విషయాలను చిన్ననాటి నుండే వారికి తెలియజేసేందుకు కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ




సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ప్రదర్శనను సందర్శించి, పలు పదార్థాలను తిని, ఆయన రుచి చూసి, విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు, విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు, అనంత చార్యులు సాయిలు ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి. నాగేశ్వరరావు తోపాటు అనంత ఆచార్యులు సాయిలు, పాఠశాల చైర్మన్ నాగుల్గామ గోపీనాథ్, నిర్వాహకులు మోటమర్రి నాగరాజు గుప్త, పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత, కరస్పాండెంట్ విజయకుమార్ ,సంధ్య, తోపాటు ఉ పాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు, పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు..

### రేషన్ కార్డ్ లేకపోవడంతో అర్హత కోల్పోతున్న యువత..

### ప్రభుత్వం తక్షణమే స్పందించి నిబంధనలు మార్చాలి

### లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ జీవన్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో 12 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెళ్లిళ్లు జరిగి వేరుగా నివాసం ఉంటున్న ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రులు రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారు.కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనలు ప్రకారం పాత రేషన్ కార్డులు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులు డిలీట్ అయ్యారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకు చేయూతనందించేందుకు స్వయం ఉపాధిఅవకాశాలుకల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకొని వచ్చింది..ఎంతో ఆశగా శిక్షణతో పాటుగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చు అని ఆశతో ఈ పథకాన్నిదరఖాస్తుచేసుకోవడానికి ఈ సేవా సెంటర్లకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసిన క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకుముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆ నెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకలు చాలా మంది నిరుద్భపడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు రాథోడ్ జీవన్ నాయక్ సూచించారు.

# బాన్సువాడలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బుధవారం బాన్సువాడ నియోజక వర్గంలోని 15 మంది కి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు రూ.4,73,000ల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులుపోచారంశ్రీనివాసరెడ్డి .మండలాల వారిగా సీఎంఆర్ ఎఫ్ లబ్ధిదారులవివరాలు....బాన్సువాడ గ్రామీణ మండలం 05 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 67,500,బాన్సువాడ మున్సిపాలిటీ ఒక్కలబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ రూ 60,000 బిర్కూర్ మండలం 04 మందిసీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ1,25,500, నసురుల్లబాద్ మండలం 05 మంది లబ్దిదారులకు రూ 2,20,000 మొత్తం నియోజక వర్గం లో 15 మంది సీఎంఆర్ఎఫ్లబ్ధిదారులకు రూ 4,73,000 మంజూరు అయినట్లుఆయనవివరించారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# సిరికొండ పోలీస్ స్టేషను పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్ సాయి చైతన్య

### పలు అంశాలపై సిబ్బందికి దిశా నిర్దేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య సిరికొండ పోలీస్ స్టేషన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ మొత్తం కలియతిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రిసిప్షన్ సెంటర్ పనితీరును, కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. 5%వా% విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకొని వాహనాల పార్కింగ్ చూసారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున తప్పనిసరి హెల్మేట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. ముఖ్యంగా గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా సైబర్ మోసగాండ్ల నుంచి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహి%శీ%చాలని అన్నారు. అనంతరం పోలీసు సిబ్బ%శీ%ది సాధక బాధలు ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సీఐ భిక్షపతి, సిరికొండ ఎస్.ఐ ఎల్. రాములు పాల్గొన్నారు.




# నూతన వధూవరులకు పలువురు ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని చిన్న మండవ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు తుమాటి గోవిందరెడ్డి దంపతులు దంపతుల కుమారుడు ,కోడలు పెళ్లి సందర్భంగా పలువురు ప్రముఖులు నూతన వధూవరులను ఆశీర్వదించారు .కార్యక్రమంలో మంత్రి పొంగిలేటి కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నేతలు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, మండల ప్రముఖులు వంకాయలపాటి సత్యనారాయణ, నన్నక నాగేశ్వరరావు , నన్నక అప్పారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నూతన తహసీల్దార్ రేణుక చావన్

టైమ్స్ అఫ్ వార్త - గాంధారి



తహసీల్దార్ల బదిలీ జరిగిన నేపథ్యంలో నూతన తహసీల్దార్ పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. వివరాల్లోకి వెళ్ళితే కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రానికి నూతన తహసీ ల్దార్గా రేణుక చావన్ ఉదయం పదవి బాధ్య తలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్ప గుచ్చాముతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది సహకారం తో మండల అభివృద్ధి కి పాటుపడతానని ఆమె పేర్కొన్నారు.

# శ్రీజగదాంబ మాత, శ్రీ సేవాలాల్ ఆలయంను దర్శనం చేసుకున్న తాజా మాజీ ఉపసర్పంచ్

టైమ్స్ అఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని వెంకటాపూర్ తండాలో ఉన్న శ్రీశ్రీశ్రీ జగదాంబ భవాని దేవి మాత మరియు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్, తపస్వి రాంరావ్ మహారాజ్ మందిరాన్ని నేరల్ తండా మాజీ ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ సందర్శించారు. అనంతరం, బంజారా పొరదేవి కాశీ పీఠాధిపతి, మహారాష్ట్ర గవర్నర్ ఎమ్మెల్సీ శ్రీ బాబు సింగ్ మహారాజ్ గురువు గారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్శనలో రాథోడ్ నెహ్రు, ఈ మందిరానికి సంబంధించిన ప్రాముఖ్యతను గురించి తెలుసుకున్నారు. అలాగే, శ్రీ బాబు సింగ్ మహారాజ్ గురువు గారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా, ఈ మందిరానికి సంబంధించిన వివరాలు, అక్కడ జరిగిన పూజా కార్యక్రమాలు, మరియు ఇతర విశేషాలను తెలుసుకున్నారు.

# గాంధారిలో సీఎం రేవంత్ రెడ్డికి క్షిరాభిషేకం

టైమ్స్ అఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రం లోని నెహ్రు చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సి లకు 42% రిజర్వేషన్ కల్పించిన చారిత్రత్మక బిల్లును ఆమోదింపజేసిన సందర్భంగా.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల మదన్ మోహన్ చిత్ర పటలకు క్షిరాభి షేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీసీలకు 42%రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారికి సామాజిక, ఆర్థిక, విద్యపరమైన అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ బిల్లు ఆమోదించడం తో బీసీ వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజనం అందించాలి

### బాన్సువాడ జడ్పిహెచ్ఎస్ పలు పాఠశాలలను సందర్శించిన విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



పదవ తరగతి పరీక్ష వేళలో విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజనం అందించాలని అలాగే బాన్సువాడ పరిధిలో గల కొనబాన్సువాడ, బాన్సువాడ బాయ్స్, గర్ల్స్ ,హై స్కూల్ బొర్లం, హైస్కూల్ ఐదు పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తున్నటువంటి పదవ తరగతి పరీక్ష రాస్తున్నట్టు వంటి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలం టూ కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలనూ ఉమ్మడి నిజాంబాద్ జిల్లా తెలంగాణ స్టూడెంట్ పరిషత్ జిల్లా అధ్యక్షులు మావూరం శ్రీకాంత్ సందర్శిస్తూ హై స్కూల్ ఇన్చార్జ్ నరహరి , ఉపాధ్యాయులు మణెమ్మ , మోహిన్ ల తో మాట్లాడడం జరిగిందని ఓ పత్రికా ప్రకటనాతో తెలియజేయడం జరిగింది.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 20-03-2025


# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా కృషి చేయాలి

**నేటి నుంచి అందుబాటులోకి కొనుగోలు కేంద్రాలు**

**రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు**

**సన్నాహక సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. రైతులు ఎక్కడ కూడా ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. రబీ వరి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీక్ష త జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో బుధవారం ఆయా శాఖల అధికారులతో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలు, ఐకెపి సీసీలు, మెప్మా ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 20వ తేదీ నుంచి జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో యాసంగిలో సాధారణానికి మించి అధిక విస్తీర్ణంలో వరి పండించారని, లక్షా 69 వేల హెక్టార్ల పైచిలుకు విస్తీర్ణంలో వరి సాగు చేశారని అన్నారు. మొత్తం 11.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా వేయగా, 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. ఇందులో 6.80 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం, దొడ్డు రకం 2.20 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని నిర్ణయించామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసారి జిల్లాలో 664 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో సన్న ధాన్యం సేకరణ కోసం 472 కేంద్రాలు, దొడ్డు ధాన్యం సేకరణకు 192 కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. తహసీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు ప్రతిరోజూ క్రమం తప్పకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ కొనుగోళ్ల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ చేయాలని, ఏమైనా సమస్యలు గమనించిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే టాబ్ ఎంట్రీలు జరపాలని, తద్వారా వారికి త్వరితగతిన చెల్లింపులు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. బిల్లుల చెల్లింపుల్లో అనవసర తప్పిదాలకు పాల్పడుతూ, నిర్లక్ష్యానికి తావిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలి.. : సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయం తో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దు.. : నాణ్యతా ప్రమాణాలను సాకుగా చేసుకుని రైతులను నష్టపర్చే ప్రయత్నాలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, రైతుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశమైనందున ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజా గౌడ్, జెడ్పి సిఈఓ సాయాగౌడ్, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి 10వతరగతి పరీక్షలు ప్రారంభం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పదవ తరగతి వార్షిక పరీక్షలు రేపటి నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా ఎడపల్లి మండలంలోని పరీక్ష కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎంఈఓ శివలింగ్ గాలప్ప తెలిపారు..రేపటి నుండి వచ్చే నెల 3 వ తేదీ వరకు కొనసాగనున్న పరీక్షల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు గట్టి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు..ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం, జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంతో పాటు జానకంపెట్ గ్రామంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలోని పదవ తరగతి విద్యార్థులు ఈపరీక్షా కేంద్రాలలో పరీక్షలు వ్రాయనున్నారు.ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియంలో 130 మంది విద్యార్థులు, జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో126 మంది విద్యార్థులు అలాగే జానకంపెట్ గ్రామంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో124 మంది,మొత్తం 3 కేంద్రాల్లో 380 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు.ఈ మేరకు పరీక్ష కేంద్రాల వద్ద జీరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని అధికారులు తెలిపారు.ఎలాంటి సంఘటనలు జరకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

# వైభవంగా సిరి లేఖలు పుస్తకావిష్కరించిన డిఇఓ అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మోపాల్ మండలంలోని సిరిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రచించిన లేఖల సంకలనం సిరి లేఖలు పుస్తకాన్ని బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ ఆవిష్కరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక రంగంలో రాణిస్తూ తమ ఆలోచనలను సరికొత్తగా ఆవిష్కరిస్తూ మునుముందుకు వెళ్లడం సంతోషదాయకమని ఈ విషయంలో సిర్పూర్ విద్యార్థులు ఒక అడుగు ముందుకేసి లేఖల రూపంలో తమ సృజన ఆలోచనలను పంచుకోవడం అభినందనీయమని, ఈ విద్యార్థులకు తెలుగు సృజన మార్గదర్శిగా వ్యవహరిస్తున్న తెలుగు ఉపాధ్యాయులు, సిరి లేఖలు పుస్తక సంపాదకులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు ను అభినందించారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీసి మంచి అవకాశాలు కల్పిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణను, ఉపాధ్యాయ బృందాన్ని డిఈవో అభినందించారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో డిసిఇబి సెక్రెటరీ సీతయ్య, గణితఫోరం బాధ్యులు కె. కాంతారావు, టిటియు జిల్లా అధ్యక్షుడు లాటికర్ రాము, పుస్తక రూపకర్త చింతల శ్రీనివాస్ గుప్త, ఉపాధ్యాయులు మోహన్, అక్బర్ బాషా, డాక్టర్ హజారే శ్రీనివాస్, పుస్తక సంపాదకులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు, సిర్పూర్ పాఠశాల నుంచి విచ్చేసిన విద్యార్థులు అక్షయ ,రచన, నందిని, శ్రీజ, తబస్సుం, వరలక్ష్మి, మాధురి, హిందూ శ్రీ, రజిత, మేఘన, హరిణి, గంగోత్రి పాల్గొన్నారు. ఈ సిరిలేఖలు పుస్తకావిష్కరణ సందర్భంగా డీఈఓను సిరిపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. డీఈవో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణను శాలువతో సన్మానించారు.



## శ్రీ జగదాంబ మాత సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరం 21వ వార్షికోత్సవం

పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



గాంధారి మండలం వెంకటాపూర్ తండ లో గల శ్రీ జగదంబ మాత - సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిర 21వ వార్షికోత్సవ కార్యక్రమంలో పౌరదేవి పిఠాదిపతి శ్రీ బాబు సింగ్ మహారాజ్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు బద్యానాయక్ , బాన్సువాడ, ఎల్లారెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## భవాని మాత సేవలాల్ మహారాజ్ మందిరం 21వ వార్షికోత్సవం

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



భవాని మాత సేవలాల్ మహారాజ్ మందిరం వెంకటాపూర్ తండా వద్ద 21వ వార్షికోత్సవం సందర్భంగా పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్, ఏనుగు రవీందర్ రెడ్డి . మందిర్ చైర్మన్ బాద్య నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులు ప్రతాప్ సింగ్, మంత్రి గణేష్, వెంకట్రెడ్డి ,రమణ ,భాను గౌడ్, పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సంబరాలు జరుపుకున్న దళిత సంఘ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఎస్సీ వర్గ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతో బోధన్ పట్టణంలోని దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. శాసన సభ లో వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంతో మంత్రి దామోదర రాజనర్సింహ కు రాష్ట్ర మాదిగ మాదిగ ఉప కులాల చైర్మన్ మేడి పాపన్నకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విద్యాసాగర్ ఉప్పల రామకృష్ణ అద్దంకి లింగయ్య మహేందర్ బెల్లిడిగా సుధాకర్ పోశెట్టి పెద్దింటి సురేష్ అద్దంకి నాగరాజు పల్లె పోగు రమణ అద్దంకి రవి మూర్తి సంఘం నాయకులు శంకర్ , ప్రవీణ్ , సింధి శంకర్ సిహెచ్ రవి, గంగాధర్ ,నాంపల్లి రాజు, చిన్న అబ్బయ్య ,కావల్ల సాయిలు పెద్దలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన లో భాగంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలలోని నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం స్కీం ను ప్రారంభించటం జరిగింది. అందుకని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారం బీర్కూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయటం జరిగింది. అలాగే నిన్న అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్లు ఆమోదించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ బీర్కూర్ మండల అధ్యక్షుడు పోగు పాండు, కిష్టాపూర్ గ్రామ అధ్యక్షుడు ఐనాలసాయిలు,అన్నారం అధ్యక్షుడుసాయిలు,బరంగెడ్గి అధ్యక్షుడు హన్మగౌండ, అనిల్,శ్రీనివాస్,బైరాపూర్ యూత్ ప్రెసిడెంట్ అజయ్,సంబాపూర్ బంగారు రవి,హన్మాండ్లు, రామచందర్, పీరయ్య, విఠల్,జగన్, సాజిద్, పిరుగౌండ,సతీష్,రాందాస్ వివిధ గ్రామాల నాయకులు, పాల్గొన్నారు.

## రేపటి నుండి పది పరీక్షలు..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



రేపటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమౌతాయని మాక్లూర్ మండల విద్యాధికారి కె సత్యనారాయణ తెలిపారు. మాక్లూర్ మండల ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలకు చెందిన బాలూరు 313 బాలికలు 332, పదవతతగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయబోతున్నారని అన్నారు.మొత్తం 645 మంది విద్యార్థిని విద్యార్థులకు 4 పరీక్ష కేంద్రాలు ఆరోటు చేశామని తెలిపారు మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మదన్పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ చంద్ర టెక్నో స్కూల్, మానిక్ బండార్ జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో సెంటర్ ఏర్పాటు చేశామని,ఉదయం 9: 30 నుండి 12: 30 గంటలవరకు నిర్వహించటం జరుగుతుందని అన్నారు. విద్యార్థి విద్యార్థులు వారివారి పరీక్ష కేంద్రాలకు సమయానికి హాల్ టికెట్ తో చేరుకొని పరీక్షలు వ్రాయాలని అన్నారు. పరీక్ష కేంద్రల వద్ద అన్నివసతులు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు వ్రాయాలని,, ఎం ఈ ఓ కె.సత్యనారాయణ తెలియజేశారు.

## సాలూరు వద్ద బ్రిడ్జి పనులు పరిశీలించిన అధికారులు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలుర వద్ద జరుగుతున్న నేషనల్ హైవే పనులను ట్రాఫిక్ సిఐ రాథోడ్, అధికారులు బుధవారం పరిశీలించారు. సాలురా వద్ద మంజీరా నదిపై నిర్మించిన బ్రిడ్జి పనులను పరిశీలించడంతో పాటు బోధన్ బైపాస్ రోడ్డు పనులను పరిశీలించారు. నేషనల్ హైవే అథారిటీస్ అధికారి సతీష్ రోడ్డు రహదారులపై ఏర్పాటు చేయవలసిందిగా సైన్ బోర్డులు జీబ్రా క్రాసింగ్ లను లైటింగ్ ఏర్పాట్ల పై సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## మిర్జాపూర్ వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం సభ్యుల సమావేశం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి మిర్జాపూర్ పాలకవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల పదివి కాలాన్ని 6 నెలలు పొడగించడం జరిగింది. దీనికి గాను పాలకవర్గ సభ్యులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ అలాగే ఇటీవల మరణించిన డైరెక్టర్ దేగ్లూరు హన్మాండ్లు కి పాలకవర్గ సభ్యులు, సంఘ సిబ్బంది, రెండు నిమిషాలు పాటు మౌనం పాటిస్తూ సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ వెన్నం రాంబాబు, వైస్ చైర్మన్ చైతన్య కృష్ణ, డైరక్టర్లు, కార్యదర్శి జాకిర్ హుస్సేన్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
20-03-2025
6

# ప్రవచనాలు ఎక్కువ.. పైసలు తక్కువ

### అప్పుల విషయంలో కేసీఆర్ పై చేసిన ప్రచారం తప్పని రుజువైంది
### అరకొర కేటాయింపులతో అభివృద్ధి, సంక్షేమం ఎలా సాధ్యమవుతుంది..?
### వాస్తవిక అంచనాలతో బడ్జెట్ లేకపోవడం దారుణం
### రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందించిన ఎమ్మెల్సీ కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కోట్స్ ఎక్కువ ఫాక్స్ తక్కువ.... ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ" అన్నట్టుగా బడ్జెట్ ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. చెప్పిన విషయాలనే పదేపదే చెప్పడం తప్ప అందులో వాస్తవాలు ఏమి లేవని తెలిపారు. అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం అరకొరా నిధులు కేటాయించిందని, కొత్త పథకాలు ఏవి కేటాయించలేదని తెలిపారు. వాస్తవిక అంచనాలతో బడ్జెట్ రూపొందించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ మీద ఎమ్మెల్సీ కవిత స్పందిస్తూ.. తీసుకున్న రుణాలకు గాను ఈ ప్రభుత్వం గత ఏడాది కాలంగా కట్టిన వడ్డీతో సహా తిరిగి చెల్లించిన మొత్తం కేవలం రూ.30 వేలు మాత్రమే అని బడ్జెట్ లెక్కలు స్పష్టంగా చెబుతున్నాయని, కానీ రూ. లక్షా 40 వేల కోట్లు అప్పులు కట్టామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పారని ధ్వజమెత్తారు. కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారం చేసినట్లు బడ్జెట్ పుస్తకాలు నిరూపించాయని ఎండగట్టారు. తెలంగాణ ఏర్పడ్డప్పటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రం చేసిన అప్పులు మొత్తం నాలుగు లక్షల 37 వేల కోట్లు అని ప్రభుత్వమే స్వయంగా బడ్జెట్లో పేర్కొందని, మరి కెసిఆర్ ఏడున్నర లక్షల కోట్లు అప్పు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా ఆరోపిస్తారని నిలదీశారు. ఇప్పటివరకు చేసిన అప్పుల్లో గత ఏడాదికాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అప్పు లక్షా 54 వేల కోట్లు ఉందని ఎండగట్టారు.




కాంగ్రెస్ అసమర్థతోనే రాష్ట్రంలో కరువు.. : ఎండల వల్లే రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయని కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. గతేడాది వర్షాలు సమృద్ధిగా పండాయని, ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వాటర్ మేనేజ్‌మెంట్ తెలియకపోవడంతోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో మిషన్ కాకతీయ ద్వారా కేసీఆర్ చెరువులు నింపారన్నారు. ఎండిన పంటలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలి ఆవరణలో కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ఆయకట్టు కింద ఉన్న పొలాలు కూడా ఎండిపోతున్నాయన్నారు. మార్చిలోనే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణా నది నుంచి 10 వేల క్యూసెక్కుల నీళ్లు ఎత్తుకుపోతుంటే చూస్తూ ఊరుకుంటున్నారని విమర్శించారు.

## ప్రతి బడ్జెట్ లో 20 వేల కోట్లు ఏవి..?

### బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బడ్జెట్ లో 20 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తామని ఐదు సంవత్సరాల్లో బిసి కులాల ప్రజలకు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ లో కేటాయించి బిసి కులాల ఆర్థిక, రాజకీయ సామాజిక సాంస్కృతిక అభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు తిసుకుంటామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ప్రకటించిన గత బడ్జెట్ లో 9 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు పేపర్ పై ప్రకటించినా బిసి కులాల కార్పొరేషన్ లకు నయా పైసా విడుదల చేయలేదని దండి వెంకట్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 11 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు ప్రకటించిన ఆచరణలో చిత్తశుద్ధిలో శూన్యమేనని తెలిపారు. విద్య, ఉపాధి, వైద్య అభివృద్ధి కోసం తగిన విధంగా నిధుల కేటాయింపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

## ఎమ్మెల్యేను కలిసిన రిజిస్టర్ కాంట్రాక్టు అధ్యక్షుడు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ రిజిస్టర్ కాంట్రాక్ట్ అధ్యక్షుడిగా ఎన్నికైన మారయ్య బుధవారం హైదరాబాద్లోని మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి, కాంట్రాక్టర్లు గుండేటి రాములు, జేమ్స్, యాదగిరి వెంకరేశ్వర్లు తదితరులున్నారు.

## ఇసుక రవాణా చేస్తున్న వాహనాలపై కేసు నమోదు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న మూడు వాహనాలను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. ఇసుక వే బిల్లులను ఫోర్జరీ చేసి ఇసుక రవాణా చేస్తున్న రెండు టిప్పర్లపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు .తెల్లవారుజామున పట్టణంలో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలపై రైతులకు అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మొక్కజొన్న పంట సాగులో రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు . బుధవారం సాలురా మండలం సాలురా క్యాంప్ లో నూజివీడు సీడ్స్ విన్నర్ బ్రాండ్ హైబ్రిడ్ మొక్కజొన్న పంట వేసిన గంగాధర్ పంట పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర ప్రదర్శనకు హాజరైన రైతులు మొక్కకజొన్న పంట సాగు లో చేపట్టవలసిన సస్య రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా మొక్క జొన్న అత్యధిక దిగుబడి యిస్తుందని నూజివీడు సీడ్స్ విన్నర్ కంపెనీ మేనేజర్ సోలంకే జయ్ కుమార్ తెలిపారు..నాణ్యమైన గింజ రంగు కలిగి ఉండటం వలన మంచి దిగుబడి వస్తుందనీ తెలిజేశారు. ఈకార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు నాగేశ్వర్ రెడ్డి,సాయి తేజ, రైతులు పాల్గొన్నారు.



# బట్టి బడ్జెట్ సబ్బండ వర్గాలను నిరాశపరిచింది

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాద్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి సంబందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఉద్దేశించి నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుదు ధన్ పాల్ సూర్య నారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతు.. తెలంగాణ సబ్బండా వర్గాలను మోసం చేసే విదంగా అన్ని వర్గాల ప్రజల ఆశలను నిరాశగా మార్చిందన్నారు. కాంగ్రెస్‌లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేసారు తప్పితే వాటి అభివృద్ధికి గత బడ్జెట్ లో కానీ ప్రస్తుత బడ్జెట్ లో కానీ చిల్లి గవ్వ కూడా కేటాయింపులు జరగలేదన్నారు. తెలంగాణ స్వరాష్ట్రము కోసం అసువులు బసిన అమరుల కుటుంబాలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపెట్టిందని మండిపడ్డారు అమరుల కుటుంబాలకు 25 వేలు, ఉద్యోగం, ఇళ్ళ ఊసే బడ్జెట్ లో లేదని అన్నారు. ఐటీ అభివృద్ధికి కేవలం 774 కోట్లు, కానీ మైనార్టీల సంక్షేమానికి 3,591 కోట్లు! అభివృద్ధికి బదులుగా మతపరమైన మోజుకే కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తూ యువత భవిష్యత్తుతో ఆటలు ఆడుతుందని మండిపడ్డారు. బీసీ సంకేమానికి లక్ష కోట్లు అన్ని ఎన్నికల ప్రచారంలో ఉదరకొట్టిన కాంగ్రెస్ గత బడ్జెట్ లో 9200 కోట్ల కేటాయించి ఈ బడ్జెట్ లో కేవలం 11, 400 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. బీసీ అభివృద్ధికి తక్కువ నిధులు కేటాయింపు అంటే వారిని అణగదొక్కే ప్రయత్నమే అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం, అదనంగా సౌకర్యాలు కల్పిస్తున్నాం అని బడ్జెట్ లో గొప్పలు పలికారు. వాస్తవం ఏమిటంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో దాదాపు 900 మంది విద్యార్థులు నాసిరకం భోజనం తిని అస్వస్థతకు గురి అయ్యారని మండిపడ్డారు. ఇకపోతే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం అని బట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్దాలు చెప్పారని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎంత మంది రైతు కూలీలకు 12 వేలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. మహిళలకు 2500, తులం బంగారం, నిరుద్యోగులకు 4 వేల భృతి సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాల ఊసే లేదన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి సంబరాలు జరుపుకొన్న కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల మానిక్ బండార్ గ్రామంలో అధ్యక్షులు రవిప్రకాష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మేనిపెస్టో లో చెప్పిన మాట కోసం అసెంబ్లీ లో బీసీ లకు 42% రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో ఎస్సి వర్గీకరణ బిల్లు లు అసెంబ్లీ లో ప్రవేశ పెట్టి, ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్బంగా ప్రజా ప్రభుత్వనికి, ముఖ్యమంత్రి రేవంత్‌కు కృతజ్ఞతలు చెప్పి, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రవిప్రకాష్, పాటు మాక్లూర్ సొసైటీ అధ్యక్షులు బూరోల్ల అశోక్, మాజీ అధ్యక్షులు దయాకర్ రావు, సీనియర్ నాయకులు లచ్చరెడ్డి, బాబు (మానిల్ బండార్ బాబన్న )కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త-మాక్లూర్

తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతో, మాక్లూర్ కేంద్రములో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటి ఆధ్వర్యములో శుభాష్ నగర్ కూడలి బస్ స్టాండ్ వద్ద మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభి షేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ పద్మ, నాయకులు దర్గల సాయిలు, లక్ష్మణ్,, చిన్నరెడ్డి, బాస్కార్, డక్ ఫారం కొత్త పెద్ద గంగాధర్, ఉన్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. శాసన సభ లో వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంతో మంత్రి దామోదర రాజ నర్సింహ కు రాష్ట్ర మాదిగ, మాదిగ ఉప కులాల సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



## బడ్జెట్ పత్రాల దహనం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించకుండా కేవలం మొక్కుబడిగా 7.5% నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.., తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అని కేటాయించిన 7.5% నిధులు ఉద్యోగుల జీతాలకు మాత్రమే కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 15% నిధులు కేటాయిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం అని డప్పులు కొట్టుకునే ప్రభుత్వం నిధులు లేకుండా అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందని అడిగారు. విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా, పెంచిన కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా నాణ్యమైన ఆహారాన్ని సంక్షేమ హాస్టల్లో అందించకుండా విద్యాభివృద్ధి ఏ విధంగా జరుగుతుందన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం చేయడానికి మాత్రమే ఈ రాష్ట్ర బడ్జెట్ ఉంటుందే గాని విద్యార్థులకు పురోగభివృద్ధి దిశగా ఉండదన్నారు. పేద విద్యార్థులకు అండగా ఉంటాం, పేదలకు అండగా ఉంటాం అంటూ గొప్పలు చెప్పుకోవడమే కాదని ఆచరణలో చూపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 శాతాన్ని విద్యారంగానికి కేటాయిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల, తెలంగాణ యూనివర్సిటీలో అగ్రికల్చర్ కోర్సులను, హోటల్ మేనేజ్మెంట్ కోర్సులను, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిజామబాద్ జిల్లా విద్యార్థుల, ప్రజల ఆకాంక్షను నెరవేర్చే వైపు జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు, మంత్రులు, పిసిసి అధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారులు, అధికార ప్రతిపక్ష నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన నియోజకవర్గానికి ఇంజనీరింగ్ కళాశాల కేటాయించుకుంటే, అన్ని జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఉంటే, నిజామాబాద్ సంబంధించిన ఎమ్మెల్యేలు మంత్రులు అందరూ ఏం చేస్తున్నారన్నారు. నిజామాబాద్ జిల్లా విద్యార్థుల ప్రజల ఆకాంక్షల నెరవేర్చే ఆలోచన ఇక్కడి అధికార ప్రతిపక్ష ప్రజాప్రతినిధులది కదా అని అడిగారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల నాయకులు తరుణ్, శ్రీకాంత్, యశ్వంత్, వర్ధన్, చారి, అఖిల్, శివ, భువనేష్, శ్రీమన్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎడపల్లి తైబజార్ వేలంపాట...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రతీ మంగళవారం నిర్వహించే వారాంతపు సంత (తైబజార్) వేలాన్ని నేడు ఎడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఈవేలం పాటలో పాల్గొనే వారు 20 వేల ధరవత్తు డిపాజిట్ చెల్లించాలని. ఈ తైబజార్ కాలపరిమితి రెండు సంవత్సరాల పాటు ఉంటుందని అన్నారు. ఆసక్తి గల వ్యక్తులు నేడు జీపీలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## స్మితాసభర్వాల్‌కు నోటీసులు?

(మొదటి పేజీ తరువాయి)..

ఏజి ఆడిట్ ఆధారంగా అంతర్గత విచారణ(ఇంటర్నల్ ఆడిట్), విశ్లేషణ జరిపించామని ఆయన స్పష్టం చేశారు. యూనివర్సిటీ పాలకవర్గం దృష్టికి తీసుకురావడం ద్వారా సమావేశంలో కూడా విస్తృతంగా చర్చించామని, ఈ విషయంపై సమగ్ర నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నామని తెలిపారు.

TIMES OF VARTHA (20-03-2025)MAD_times of varha main (13-2).qxd 3/20/2025 5:47 AM Page 7



# శ్రీరామమఠంలో శ్రీరామ నవమి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో గల అతి పురాతన శ్రీరామ మఠంలో ఈ నెల 30వ తేదీ నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీరామ మఠం నిర్వాహకులు తెలియజేశారు. ఎడపల్లి మండల కేంద్రం లో 369 సంవత్సరాల క్రితం ఛత్రపతి శివాజీ మహరాజ్ గురువైనటువంటి సమర్ధరామదాసు నిర్మించినటువంటి శ్రీరామమఠంలో ప్రతి ఏటా శ్రీరామ నవమి ఉత్సవాలను ఘనంగా జరపబడుతాయని మఠం పీఠాధిపతి అన్న జయరాం మహారాజ్ తెలిపారు. ఈమేరకు మఠం నిర్వహకులతో కలిసి ఉత్సవాలకు సంబందించిన కరపత్రాలను, గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్న జయరామ్ మహరాజ్ మాట్లాడుతూ... ఈ నెల 30నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకు 9రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా 6వ తేదిరోజున శ్రీరామ జన్మఉత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సంతానలేమితో బాధపడుతున్న దంపతులు బాలరాముణ్ణి ఒడిలోకి తీసుకోవడం వల్ల సంతానం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని అన్నారు. అనంతరం 7వ తేదీ రోజున స్వామివారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరపబడుతుందని అన్నారు. శ్రీరామనవమి ఉత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితయాదవ్, సాంబ మహారాజ్, శంకర్ బాబా, రామారావు దేశముక్, కరణంశ్రీనివాస్ రావు, నటరాజ్ గౌడ్, మల్లెపూల శ్రీనివాస్,రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, రమ,మఠం నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఈశ్వరి బాయి పేరుపెట్టి గౌరవించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరుగని పోరు చేసిన తెలంగాణ పోరాట యోధులను వారి త్యాగాలను స్మరించే విధంగా వారి పేర్లను తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూని వర్సిటీలకు, సంస్థలకు పెట్టి గౌరవించాలని సంకల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా దళిత ప్రజా సంఘాల జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ యూనివర్సిటీకి తొలి దశ తెలంగాణ పోరాట యోధురాలు ఫైర్ బ్రాండ్ ఈశ్వరీబాయి పేరును పెట్టి గౌరవించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు నిజామాబాద్ జిల్లాలోని దళిత ప్రజాసంఘాల జేఏసీ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు టీమ్ కన్వీనర్ సక్కి ఉదయ్, దేవిదాస్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టేటి మోహన్ రావు, జనరల్ సెక్రెటరీ నాంది వినయ్, భీమ్ ఆర్మీ జిల్లా జనరల్ సెక్రెటరీ బత్తుల కిష్టయ్య, డిక్కి జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరమణ, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షులు అబ్బి ప్రగతి, ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్, ఉపాధ్యక్షులు తర్ల లక్ష్మణ్ మాట్లాడుతూ తొలి దశ తెలంగాణ పోరాటంలో ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసిన పదవులకు ఆశపడకుండా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను ప్రజాక్షేత్రంలో నిలిపిన తెలంగాణ పోరు వనిత ఈశ్వరి బాయి తెలంగాణ రాష్టానికి అందించిన సేవలకు గుర్తుగా తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఆమె పేరును ప్రతిపాదించిన సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయాన్ని కొందరు దళిత వ్యతిరేకులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళిత అణగారిన కులాల అభ్యున్నతే లక్ష్యంగా జీవితాంతం కృషిచేసిన ఈశ్వరీబాయి పేరును తెలంగాణ విశ్వవిద్యాలయానికి పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఆమె తెలంగాణ రాష్టానికి అందించిన సేవలకు తగిన గుర్తింపును ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు షేట్పల్లి నారాయణ, రాజేందర్, రఘు, ప్రభాస్, రవి, మురళి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# రెంజల్‌లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి/ రెంజల్

ఎస్సీవర్గీకరణ బిల్లును రాష్ట్ర శాసనసభలో ఆమోదం పొందిన నేపథ్యంలో రెంజల్ ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. టపాసులుకాల్చి స్వీట్లుపంపిణీ చేసి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లస్సింగారి భూమయ్య మాట్లాడుతూ... 30ఏండ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీంకోర్టుతో పాటు అసెంబ్లీ ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిందని ఇది మాదిగ అమర వీరులకు అంకితమని అన్నారు. అలాగే ఎడపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, సీఎంరేవంత్ రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో బండారి పోశెట్టి మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి, లసింగారి నరేష్ మాదిగ,ప్రధాన కార్యదర్శి,లసింగారి రవిప్రసాద్ మాదిగ, కార్యదర్శి, దగుల రూపేష్ మాదిగ, గ్రామ అధ్యక్షులు,దగ్గుల సాయిలు, మాదిగ తదితరులున్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి హోంగార్డ్ మృతి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామశివారులో కాలకృత్యాలు తీర్చుకొనేందుకు వెళ్ళి కాలుజారీ ప్రమాదవ శాత్తు బావిలో పడి ఓవ్యక్తి మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో చోటు చేసుకొంది. వివరాలిలా ఉన్నాయి గ్రామానికి చెందిన ఒలేటి శ్రీనివాస్(42) హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల అనారోగ్యం బారిన పడడంతో ఇంటివద్దే ఉంటున్నాడు. ఈక్రమంలో మంగళవారం రాత్రి గ్రామశివారులో కాలకృత్యాలు తీర్చుకొనేందుకు వెళ్ళి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. మృతుని తల్లి బాలమ్మ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణరెడ్డి తెలిపారు.

# ఎస్ఎస్సి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం

## జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. మార్చి 21 నుండి ఏప్రిల్ 4 జరుగనున్న ఎస్ఎస్సి పరీక్షల కొరకు జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 4730 మంది బాలురులు, 4468 మంది బాలికలు, గతంలో అనుత్తీర్ణులైన 221 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ పరీక్ష ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.50 గంటల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 11 గంటల వరకు మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్, ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-1, పార్ట్-2, 22న సెకండ్ లాంగ్వేజ్, 24న థర్డ్ లాంగ్వేజ్, 26న మాథమెటిక్స్, 28న సైన్స్ పార్ట్-1 ఫిజికల్ సైన్స్, 29న సైన్స్ పార్ట్-2 బయోలాజికల్ సైన్స్, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్, ఏప్రిల్ 3న ఓఎస్ఎస్సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సాన్ట్ అండ్ అరబిక్), ఎస్ఎస్సి ఒకేషనల్ కోర్స్ (థియరీ), 4న ఓఎస్ఎస్సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సాన్రెట్ అండ్ అరబిక్) పరీక్షలు ఉంటాయని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందన్నారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు, పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేత, పరీక్ష సమయానికి అనుకూలంగా విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు టిజిఎస్ఆర్టిసి బస్సు సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది నియామకం, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా, పరీక్ష కేంద్రాలలో పారిశుధ్యం నిర్వహణ ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, విద్యార్థులు హాల్ టిక్కెట్ లను %ఎంవ్.వశ్రీఖఅస్త్రుఖఖు.స్త్రశీజ.అఅ% వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చునని, పరీక్షల విషయంలో ఎవరికైనా సందేహాలు ఉంటే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్లు 7032463114, 9440688034 లలో సంప్రదించవచ్చునన్నారు.

# మార్చి 21 లోగా బ్యాంక్ ఖాతా వివరాలు అందజేయాలి

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల విద్యార్థులకు అందించే ఫీజు రియంబర్స్మెంట్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తమ వాటాను పొందేందుకు తమ బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్ బుక్ పత్రులను మార్చి 21 లోగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో అందించి, అన్ లైన్ లో పొందుపర్చుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రతి కళాశాల తమ లెటర్ హెడ్ పై ఖాతా వివరాలతో పాటు స్టేట్మెంట్ ప్రతిని జత పరిచి అందించాలన్నారు.

# జిల్లాలో ఆహార భద్రత నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి

## అదనపు కలెక్టర్ వీరా రెడ్డి హెచ్చరిక



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

వివిధ రకాల వ్యాపారస్తులు ప్రజలకు అందించే ఆహార పదార్థాలను కల్తీ చేసి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి హెచ్చరించారు. కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధ్యక్షతన అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్. జిల్లా అధికారులతో ఏర్పాటు చేసారు. ఈ సమావేషానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ కలెక్టర్ వీరారెడ్డి మాట్లడుతు జిల్లాలో ప్రజలకు అందించే ఆహార విధానాలపై కమిటీ విప్లవాత్మకమైన నిర్ణయాలను తీసుకుందన్నారు. ప్రజలకు,ఆహారం అందించే హోటల్లలో,హాస్టల్లో, పాఠశాలలలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, పాలను విక్రయాల కేంద్రాలలో బేకరీలలో, స్వీట్ దుకాణాలలో ఇతరేతర కేంద్రాలలో విక్రయించే ఆహార పదార్థాలలో ఎలాంటి కల్తీ జరగకూడదని హెచ్చరించారు. రంగులను కానీ. నాణ్యత లోపించిన పదార్థాలను. నూనెలను కుళ్లిపోయిన పదార్థాలను, కల్తీ అయిన పాలను కల్తీ అయిన స్వీట్లను, కూరగాయలకు రంగులు అద్దడం వంటి పనులను వికయితలు చేసిట్లు అధికారుల తనిఖీలలో పేలినట్లయితే చట్టరీత్యా శిక్ష అనుభవించాల్సి వస్తుందని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలకు క్రయ విగ్రేతలు అందించే ఆహార పదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యవంతమైనవిగా శుభ్రమైనవిగా నాణ్యమైనవిగా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఫస్సి లైసెన్స్ పొందిన ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని ఆర్గానిక్ ఫుడ్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు దాని వైపు మొగ్గు చూపాలని కోరారు. ప్రజలు ఆర్గానిక్ పంటలను అత్యధికంగా పండించుటకు ప్రయత్నించాలని, ఆహారం కల్తీ వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు, రోగాలు వస్తున్నాయి కాబట్టి ప్రజలకు అందించే ఏతిను పదార్థాలైనా కల్తీ లేకుండా నాణ్యమైనవిగా శుభ్రమైనవిగా ఆరోగ్యవంతమైనవిగా అందించాలని లేనిచో వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు సమిష్టిగా బాధ్యత తీసుకొని, సురక్షిత ఆహారం అందించడంలో అధికారులు సమన్వయంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేఫ్టీ అధికారి స్వాతి, సుమన్ కళ్యాణ్, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, వ్యవసాయ అధికారి గోపాల్, డిప్యూటీ సివిల్ సప్లై అధికారు లు రోజా రాణి, సంబంధిత అధికారు లు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయ అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (KVS)2025-26 సంవత్సరంలో అడ్మిషన్ నోటిఫికేషన్‌ను అధికారికంగా విడుదల చేసింది. బాల్వాటిక 1 నుండి 3, క్లాస్ 1 కి అడ్మిషన్ల ఆన్లైన్ రిజిస్ట్రేషన్ మార్చి 7న ప్రారంభమై 21 మార్చ్ 2025 రాత్రి 10 గం. రిజిస్ట్రేషన్ విండో తెరిచి ఉండి ఆ తర్వాత ముగుస్తుంది. ఆసక్తి కలిగిన తల్లిదండ్రులు, సంరక్షకులు వెంటనే KVS అధికారిక వెబ్‌సైట్ kvsangathan.nic.in సందర్శించి తమకు కావలసిన కేంద్రీయ విద్యాలయమును ఎంచుకొని గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలి.

# నిజామాబాద్ జిల్లా బాలికల జట్టుకు అండర్ 14 ఫుట్ బాల్ ఛాంపియన్షిప్

## అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





నిజామాబాద్ జిల్లా అండర్ 14 ఫుట్బాల్ బాలికల జట్టు తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ చాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఇటీవల వనపర్తిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్‌లో నిజామాబాద్ అండర్-14 బాలికల జట్టు అద్భుతమైన ఆట తీరని ప్రదర్శించి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రాథమిక రౌండ్లలో ఖమ్మంపై 5-0, హైదరాబాద్‌పై 4-0తో వరుస విజయాలు సాధించగా రంగారెడ్డితో 0-0తో మ్యాచ్ డ్రా గా ముగిసింది. సెమీఫైనల్‌లో మహబూబ్‌నగర్‌పై 3-2 తేడాతో గెలిచి ఫైనల్ కు ప్రవేశించింది. ఇక తుది పోరులో ఆదిలాబాద్‌పై 2-0 గోల్ ల తేడాతో ఏకపక్ష విజయం సాధించి టోర్నీ ఛాంపియన్షిప్ ను సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్లో హరిణి యాదవ్, నక్షత్ర తమదైన శైలిలో ఆట తీరును ప్రదర్శించి ఇరువురు చెరోక గోల్ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ఆట తీర్పు ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎంపికైన వారిలో హరిణి యాదవ్ (విజన్ పబ్లిక్ స్కూల్), ఎం. నక్షత్ర ( జడ్పిహెచ్ఎస్ బోర్గావ్), బి. మాధవి ( జెడ్ పి హెచ్ ఎస్ బోర్గావ్), స్టాండ్‌బైగా ఎంపికైన బి. మాధవిని సత్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ డీఈవో పి. అశోక్ డీసీఈబీ సెక్రటరీ సీత్తయ్య, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎన్. నాగమణి, కమిటీ సభ్యులు బి. గోపీ రెడ్డి, జి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల పొలం బాట...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏఈఈ మారుతి సూచించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పొలం బాట కార్యక్రమంలో భాగంగా బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో వ్యవసా య క్షేత్రాల్లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999